# శైశవం నుండి మధ్య బాల్యం వరకు వికాసం

దీని ద్వారా పిల్లవాడు పుట్టినప్పటి నుండి మధ్య బాల్యం వచ్చే వరకు వికాసం ఎలా జరుగుతుందో వర్ణించగలుగుతాము. ఈ వికాసాలన్నీ అనువంశికలు, పరిసరాలు రెండింటి యొక్క ఫల స్వరూపమును ,రెండవది వికాసంలో ఎల్లప్పుడూ వ్యక్తిగతమైన భేదాలు ఉంటాయి. అభివృద్ధిలోని వరుసక్రమం ఒకే విధంగా ఉన్నప్పటికీ దీనిలోని వేగం ప్రతి పిల్లవాడిలోను ఉండవచ్చును.

## శైశవము నుండి  బాల్యము వరకు అభివృద్ధి

●శారీరక వికాసం: ఎత్తులు ,బరువులో మార్పు ,ఎముకల, పండ్ల వృద్ధి, సునిశిత చాలక వికాసం.(చిన్న కండరాలను ఉపయోగించేవి, పెద్ద కండరాలను ఉపయోగించేవి)

● సాంఘిక వికాసం: సాంఘిక చిరునవ్వు ,అనుబంధం సమన్వయ బంధం ,పరస్పర చర్య ,సామూహిక ప్రవర్తన నేర్చుకొనుట.

● ఉద్వేగ వికాసం: పెరుగుతున్న వయస్సు తెచ్చే మార్పు భావోద్రేకాలతో భిన్నమైన ఉద్దేశాలు ,ఉద్వేగ ప్రకటన ,ఉద్వేగం పుట్టుక ,సర్దుబాటు విధానాలు.( ఆనందం, కోపం ,భయం)

● భాషా వికాసం: వయస్సుతో పాటు భాషలో కూడా మార్పు వస్తుంది. ధ్వని రూపంలో తన ప్రకటనను తెలియజేస్తారు. మాట్లాడే విధానం అభివృద్ధి చెందుతుంది.( బహు భాషా విధానం)

◆ ఉదాహరణకు – నవ్వడం, ధ్వనులు చేయడం, గుర్తింపదగు భాషలో

1,2 శబ్దాలు ,టెలిగ్రాఫిక్ భాష మొ"నవి.

●సంజ్ఞానాత్మక వికాసం: తన శరీరాన్ని అన్వేషించుట ,వస్తు శాశ్వతత్వం గ్రహించుట, గుర్తులు వాడుట, నవ్య ఆలోచన ,తార్కిక ఆలోచన ,అమూర్త ఆలోచన చేయలేకపోవుట.

● నైతిక వికాసం: పెరుగుతున్న వయసు నేర్పే సూత్రాలు గ్రహించుట, ఉద్దేశ్య0 హేతువుల పై దృష్టి , 'తన 'ఆలోచన నుండి సంఘ ప్రమాణాలపై దృష్టి.

వయస్సుతో పాటు ఉద్వేగ వికాసంలో వచ్చే సంక్షిప్త మార్పులను గమనించవచ్చు .సమర్ధత ,అసమర్థతను ,మంచి ,చెడు అనేవి ప్రతి సంస్కృతిలోనూ భిన్నంగా ఉంటాయి. నిజమైన నైతికత తొలి బాల్యంలోనే అభివృద్ధి చెందుతుంది.